RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

రిపోర్టర్లు కావలెను

MSG

మన సాక్షి పేపర్ & ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.



అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

మన సాక్షి

CONTACT
7095686969
9676333440

తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :01 సంచిక :04 పేజీలు : 6 బుధవారం 04 జూన్ 2025

# బనకచర్ల ప్రాజెక్టును ఒప్పుకోం

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.సముద్రంలో కలిసే నీళ్లే వాడుకుంటామని ఏపీ నేతలు ఎలా చెబుతారని ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ "బనకచర్లను అడ్డుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్‌కు లేఖలు రాశాం.ఈ అంశంపై కేంద్ర మంత్రితో నేరుగా మాట్లాడాం. ప్రాజెక్టును అడ్డుకోవాలని కోరాం. మా అభ్యంతరాలను కేంద్రానికి తెలియజేశాం. ఈ అంశంపై సరైన సమయంలో స్పందిస్తాం" అని ఉత్తమ్ తెలిపారు.




## పెరుగుతున్న కొవిడ్ కేసులు

మన సాక్షి గొంతుక డెస్క్ అనేక దేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. హాంకాంగ్, సింగపూర్, చైనా వంటి దేశాల్లో కొవిడ్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. భారత్‌లో కూడా కొవిడ్ కేసులురోజురోజుకివిపరీతంగాపెరుగుతున్నాయి.క్రమంలోనే భారత్‌లో కొవిడ్ కేసులు 4000 దాటాయి. ఈ నేపథ్యంలో ఒక్క రోజులోనే నలుగురు మరణించారు. వీరిలో 22 ఏళ్ల యువతి, 25 ఏళ్ల యువకుడు ఉండటంఆందోళనకలిగిస్తోంది.సోమవారం రాత్రి 8 గంటల వరకు వచ్చిన కొవిడ్ నివేదిక ప్రకారం భారత్‌లో 3,961 కొత్త కేసులు నమోదయ్యాయి. కేరళలో అత్యధికంగా కొవిడ్ కేసులు నమోదయ్యాయి. కేరళలో 1,435 కొత్త కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్ర,ఢిల్లీ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.





## 10 ఎకరాలుంటే 17 ఎకరాలకు పాస్ బుక్కులు

మన సాక్షి గొంతుక డెస్క్ దేశ చరిత్రలో అరుదైన చట్టం భూభారతి అని, రైతుల భూములు సర్వే చేయించి సరిహద్దులు గుర్తించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడమే ఈ చట్టం లక్ష్యమన్నారు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కటీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి చట్టం రైతుల హక్కులను కాల రాసిందని, రైతును ఆగం చేసిందన్నారు.బిఆర్ఎస్ నాయకులు వాళ్లకు కావాల్సిన వ్యక్తులకు భూములు కట్టబెట్టారు. తిరిగి సవరణ చేసే అవకాశం లేకుండా ధరణి చట్టాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చింది. పది ఎకరాల భూమి ఉంటే 17 ఎకరాలకు పాస్ బుక్కులు ఇచ్చారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులకు ప్రయోజనం చేకూరేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేస్తున్నాం. ఎన్నికల ముందు చెప్పినట్టుగా ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపాం. భూ సంస్కరణ ల చట్టంలో భాగంగా రాష్ట్రంలో 26 లక్షల ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచింది. దానిని బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టంలోని పార్ట్ బి లో పెట్టింది.. కానీ వాటిపై ఎలాంటి విచారణ చేయలేదు.

# కన్నీరు పెట్టుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక డెస్క్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కన్నీరు పెట్టుకున్నారు. పక్కనే ఉన్న మహిళలు ఊరుకో అక్కా అంటూ ఓదార్చారు. ఇంతకీ ఈ యువఎమ్మెల్యేకిఏంకష్టమొచ్చింది. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో యశస్విని రెడ్డి పాల్గొన్నది. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసే సమయంలో భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకుంది.కాంగ్రెస్ ప్రభుత్వంలో తన చేతుల మీదుగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేయడం పట్ల బాగోద్వేగానికి గురై కన్నీరు పెట్టుకుంది ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఆ సమయంలో పక్కనే ఉన్న మహిళలు ఊరుకో అక్కా అంటూ ఓదార్చారు.



## తగ్గేదే లే అంటున్న కమల్ హాసన్

మన సాక్షి గొంతుక డెస్క్ పాన్ ఇండియా మూవీగా విడుదలవుతున్న ఈ ప్రమోషన్స్ లో కమల్ హాసన్ మాట్లాడుతూ.. కన్నడ భాషపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. చెన్నైలో థగ్ లైఫ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో, కన్నడ నటుడు శివరాజ్ కుమార్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ, "కన్నడ భాష తమిళం నుంచి పుట్టింది" అని కమల్ హాసన్ అన్నారు. ఈ వ్యాఖ్యలు కర్ణాటకలో ఆగ్రహాన్ని రేకెత్తించాయి, కన్నడిగులు దీనిని తమ భాషా గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యగా భావించారు.కమల్ హాసన్‌పై కర్నాటక హైకోర్టు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అయినప్పటికి సారీ చెప్పడానికి కమల్ నిరాకరించారు. " నేను తప్పుగా మాట్లాడలేదు.. క్షమాపణ చెప్పను.. థగ్ లైఫ్ ను కర్నాటకలో విడుదల చేయడం లేదు" అని కమల్ అన్నారు.



# పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా?

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీలోని గుంటూరు జిల్లా తెనాలిలో నడిరోడ్డుపై ముగ్గురు యువకులను పోలీసులు చితకబాదిన ఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు.గంజాయి మత్తులో దాడికి ప్రయత్నించారని వారిపై తప్పుడు కేసులు పెట్టి నడిరోడ్డుపై చితకబాదడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులు ఎవరి మీద అయినా ఉండొచ్చుని.. ఆ వ్యవహారాన్ని కోర్టులు చూసుకుంటాయని తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబుపై 24 కేసులు ఉన్నాయని.. అలా అని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా? పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా? ఇలా చేసే నైతికత పోలీసులకు ఉందా అని ప్రశ్నించారు. పరువు ప్రతిష్టలను తీకే హక్కు పోలీసులకు ఉందా అని నిలదీశారు. నడిరోడ్డుపై కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారని అడిగారు.తెనాలిలో నడిరోడ్డుపై పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను జగన్ పరామర్శించారు. వారి కుటుంబాలను ఓదార్చారు. వైసీపీ తరఫున వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అప్పుల పాలైందని మండిపడ్డారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ దిగజారిపోయిందని విమర్శించారు. పోలీసుల వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యమని అన్నారు.



## ఇందిరాగాంధీ ఎవరికీ భయపడలేదు..

మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోడీ భయపడ్డారని విమర్శించారు. నరేందర్.. సరెండర్ అనగానే బెదిరిపోయాడని అన్నారు. ట్రంప్ భయంతోనే పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ప్రకటించారని ఎద్దేవా చేశారు. గతంలో పాకిస్తాన్‌తో యుద్ధ సమయంలో ఇందిరా గాంధీ ఎవరికీ భయపడలేదని గుర్తుచేశారు. చైనా, పాకిస్తాన్‌కు భారత్ సత్తా ఏంటో ఆమె చూపించారని అన్నారు. సరెండర్ కావడం బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలకు అలవాటే అని తెలిపారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## హనుమాన్ చాలీసా...

ఘనాపూర్ మండల్ జూన్ 3( మన సాక్షి గొంతుక ):

ఖిల్లా ఘనపురం గ్రామంమండల్ వనపర్తి జిల్లా కేంద్రంలో సంత బజారు ఆంజనేయ స్వామి దేవాలయంలో నేడు హనుమాన్ చాలీసా పారాయణం 37వ వారం గ్రామా యువత మరియూ పిల్లలు అలాగే ఈ కార్యక్రమంలోనరసింహులు,కేశవ్,గోపాల్ శ్రీనివాస్ వెంకటేష్లు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రత్యేకమైన ఎస్టీ కమిషన్ ను ఏర్పాటు చేయాలి

### టి ఆర్ జి ఎస్ రాష్ట్రసహాయకార్యదర్శిరమావత్ నరేష్ నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం

హాలియా:02-06-202తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన ఎస్టీ కమిషన్ ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రామావత్ నరేష్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన గిరిజన జాతుల హక్కులను వారి ప్రయోజనాలను పరిరక్షించడంలోఎస్టీ కమిషన్ సహాయపడుతుందని అన్నారు తెలంగాణలో ఎస్సీ ఎస్టీ లను కలిపి ఒకటే కమిషన్ ఉండటం వలన గిరిజనులకు అన్యాయం జరుగుతుందని అన్నారు అందుకే రాజ్యాంగం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ కమిషన్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి గిరిజన జాతుల సమస్యలను మరియు వారి అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.




## మండల కమిటీని ప్రకటించిన బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 3 హైదరాబాద్ భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల కమిటీని జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆదేశానుసారం మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి బీజేపీ మండల కమిటీని ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా పూజారి రవీందర్ బయ్య రమ పీసాల సాంబయ్య మామిడిపల్లి శారదప్రధాన కార్యదర్శులుగాబయ్య పైడి రవ్వ శివప్రసాద్ నియమితులయ్యారు. కార్యదర్శులుగాజివ్రజ రవికుమార్ బలవంతుల ప్రమీల తిప్పని రాంబాబు కోరుకొప్పుల నాగరాజు కోశాధికారిగా జక్కుల మహేందర్ ను మరియు మండలంలోని వివిధ గ్రామాల నుండి 35 మందిని మండల కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగిందినూతనంగా మండల కమిటీలో నియమితులైన వారందరికీ మండల అధ్యక్షులు ప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నూతనంగా నియమితులైన వారందరు ఆత్మకూరు మండలంలో పార్టీని బూత్ స్థాయి నుండి పటిష్టం చేస్తూ ఆత్మకూరు మండలంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను. అని ఆయన అన్నారు.



## వీర రాఘవరెడ్డి రెండోసారి అరెస్ట్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 3 చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి చేసి జైలుకు వెళ్లిన వీర రాఘవరెడ్డికి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. తాజాగా వీర రాఘవరెడ్డి అరాచకాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఈ విషయమై మొయినాబాద్ పోలీసులు మరోసారి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మే 1న వీర రాఘవరెడ్డి చిలుకూరు గ్రామస్తులతో గొడవపడి ఒక వ్యక్తిపై దాడి చేయగా అతనికి తీవ్ర గాయాలైనట్లు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. ఈ కేసు విషయమై పోలీసుల విచారణ మేరకు వీర రాఘవరెడ్డి చాలా అఘాయిత్యాలకు పాల్పడ్డాడని విచారణలో తేలింది. అనంతరం వీర రాఘవరెడ్డిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు చర్లపల్లి జైలుకు తరలించినట్లు మొయినాబాద్ పోలీసులు తెలిపారు.



## ఈనెల 6 నుంచి శంకర్‌పల్లి అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు జూన్ 6 నుంచి 8 వరకు నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు తెలిపారు. తపోవనం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సద్గురు సచ్చి దానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. జూన్ 6న గణపతి పూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, పంచగవ్య మేలణం, రక్షాబంధనం, అంకురార్పణం, ధ్వజారోహణం, గౌరీ పూజ, సర్వతోభద్ర మండల వాస్తు యోగిని నవగ్రహ క్షేత్రపా లక దేవతారాధన, రాకమచర్ల భజన మండలి భజన, తీర్థ ప్రసాదం, అన్నదానం జరుగుతాయి. జూన్ 7న గణపతి పూజ, అవాహిత దేవతారాధన, అగ్నిమథనం, రుద్రహోమం, పురుషసూక్త, శ్రీ సూక్త, మూలమంత్ర హోమాలు, శతకలశస్థాపన, చతుర్వేద పఠనం, సాయంత్రం 4 గంటలకు హనుమాన్ దేవాలయం నుంచి అయ్యప్ప దేవాలయం వరకు విగ్రహ ఊరేగింపు నిర్వహి స్తారు. జూన్ 8న గణపతి పూజ, అవాహిత దేవతా హోమాలు, శత కలశాభిషేకం, పూర్ణాహుతి, చక్రతీర్థం, కలశ ఉద్వాసనం, తీర్థ ప్రసాదం, అన్నదానం, సాయంత్రం 5:30 గంటలకు దివ్యపదు నెట్టాంబడి పూజ, శ్రీ విపంచిశర్మ సంగీత విభావరి ఉంటాయాని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగం, జూలకంటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించున్నట్టు తెలిపారు.



## నా భూమికి పట్టా ఇప్పించండి సారు

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలోని తప్పట్ల పోచయ్య హైదరాబాదులోని ప్రజాభవన్ లో ఫిర్యాదు చేసి, అనంతరం మాట్లాడుతూ నా వ్యవసాయ భూమి , 2015 సంవత్సరం నుండి రికార్డులో లేదని అధికారులు చెబుతున్నారు, నాకు గతంలో, భూ యజమాన్యకు హక్కు, పాత పాసుబుక్కులు మరియు,తో క పాస్ బుక్ లు తీసుకొని గత కొన్ని సంవత్సరాలుగా బచ్చన్నపేట ఎమ్మార్వో ఆఫీసు చుట్టూ మరియు జనగామ కలెక్టర్కు పలుమార్లు ఫిర్యాదు చేసిన, ఫలితం లేదు, అన్నిఉన్న అధికారులు ఈ ముసలోడి బాధలు ఎవ్వరు అర్థం చేసుకోవడం లేదు అందుకోసం ఈరోజు హైదరాబాదులోని ప్రజా భవన్ లో నా యొక్క పత్రాలను అధికారుల కు ఇచ్చి, నా కష్టాన్ని చెప్పుకోవడం జరిగిందని కొన్ని సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోలేదు, గతంలో కొంతమంది, అధికారులు డబ్బులు ఇస్తేనే నీ భూమి పాసుబుక్కులోకి ఎక్కిస్తామని చెప్పారు ,నా దగ్గర అంతా డబ్బు లేదు అన్నందుకు నా బుక్కును దూరం పెట్టి నన్ను చాలా ఇబ్బందులకు గురి చేసినారు, కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆనాటి ఇందిరమ్మ మా దళితులకు భూములు ఇచ్చినారు, ఈనాటి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం, నా మీద దయ తలచి నా పాస్ బుక్కు ఇవ్వగలరని అన్నారు, గత సంవత్సరము 2024లో నా యొక్క భూమి నుండి బచ్చన్నపేట మండల తాసిల్దార్ కార్యాలయం కు కాలినడకన వెళ్లి అధికారుల కాళ్ళు మొక్కుతాను అని వేడుకున్న నా అయినా అధికారులు నా మాట పట్టించుకోలేదు, ఎంతమంది కొత్త ఎమ్మార్వోలు వచ్చి మీ భూమి పట్టా చెప్పడమే కానీ ఇంతవరకు ఎవరు చేయలేదని, అన్నారు,ఇప్పుడైనా ఒక దళితుడైన నాకు అధికారులకు దయతలిచి నా భూమి పట్టా ఇప్పించగలరని కోరారు.



## భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు

### సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది గడ్డం శేఖర్ యాదవ్

మన సాక్షి గొంతుక /శంషాబాద్ మండలం ముచింతల్ గ్రామంలో,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టంపై శంషాబాద్ మండలం ముచింతల్ గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శంషాబాద్ తహసీల్దార్ రవిందర్ దత్తు, ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన శంషాబాద్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్,మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా గ్రామీణ ప్రజలకు భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి కొత్త దారి తెరుచుకుంది. దీనివల్ల భూముల పట్టాదారులకు హక్కులు మరింత బలపడతాయి. ఈ చట్టాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో అర్థం చేసుకొని ఉపయోగించుకోవాలి” అని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్కుడ ఎంపీటీసీ అశోక్, జొన్నడ రఘు, బిర్ల కృష్ణయ్య, కొత్త రాకేష్, పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అధికారులతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై చట్టానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.



## ఉమ్మడి పెబ్బేరు మండలంలో రెవిన్యూ సదస్సులు...

ఖిల ఘనాపూర్ మండల్ జూన్ 3( మన సాక్షి గొంతుక ): వనపర్తి జిల్లా ఉమ్మడి పెబ్బేరు మండల కేంద్రంలోని రెవెన్యూ సదస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి వారి ఆదేశాల మేరకు పెబ్బేరు మండల తాసిల్దార్ ఎమ్మార్వో ఆధ్వర్యంలో నేడు అయ్యవారిపల్లి గ్రామంలో, జానంపల్లి గ్రామంలో, జానంపేట గ్రామంలో, నిర్వహిస్తున్న ఇటీ రెవెన్యూ సదస్సులను పెబ్బేర్ మార్కెట్ చైర్మన్ ప్రమోద్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరై సదస్సు సందర్శించి రైతులకు సరైన అవగాహన కల్పించి సదస్సులను జయప్రదం చేయాలని సదస్సులను పూర్తిచేయాలని రెవెన్యూ అధికారులకు కోరారు. ఇటి కార్యక్రమంలో మురళి గౌడ్,పెబ్బేరు ఎమ్మార్వో నందకిషోర్, పెబ్బేర్ డిటి రాజు,శ్రీరంగాపూర్ ఎమ్మార్వో అనురాధ, శ్రీరంగాపురం డిటి జిల్లా, యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్ రెడ్డి,బుద్ర మోని రాములు, యాదవ్ అయ్యవారిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్,ఆనంద్,సాగర్, లక్ష్మణులు నాయుడు, వెంకటరత్నం,నాయుడు ప్రభాకర్ గౌడ్, బాలరాజు శెట్టి,కురుమూర్తి, జానంలు తదితరులు పాల్గొన్నారు.



## 10వ తరగతి ప్రతిభా పురస్కారం అందుకున్న బైరవోని అఖిల్

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడ్:గుర్రంపోడు మండలం కొప్పోల్ గ్రామానికి చెందిన బైరవోని యాదయ్య శివ కుమారి దంపతుల కుమారుడు అఖిల్ 10వ తరగతి ప్రతిభా పురస్కారం అందుకున్నాడు. మంగళవారం హైదరాబాద్ లో 2024-25 సంబంధించి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రతిభ పురస్కారాలు అందజేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి 7గురు విద్యార్థులు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. బైరవోని అఖిల్ మిర్యాల గూడ అవంతి పురం బీసీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివి 600మార్కులకు గాను 577మార్కులు సాధించాడు. అఖిల్ ప్రతిభా పురస్కారంతో పాటు రూ. 10,000 నగదును గురుకులాల రాష్ట్ర కార్యదర్శి సైదులు చేత అందుకున్నాడు. ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని ఆయన అన్నారు.








## రైతులకు వరి, జొన్న మినీ కిట్ల పంపిణీ

### ప్రొఫెసర్ శ్రీధర్ చేతుల మీదుగా విత్తనాల పంపిణీ

కొందుర్గు, జూన్ 2 (మన సాక్షి గొంతుక):తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం చేపట్టిన నూతన కార్యక్రమాల్లో భాగంగా, నాణ్యమైన విత్తనాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన “గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనాల పంపిణీ” కార్యక్రమం కొందుర్గు మండల రైతు వేదికలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రతినిధిగా హాజరైన ప్రొఫెసర్ డాక్టర్ ఎం. శ్రీధర్, రైతులకు విత్తనాల ప్రయోజనాలు, పంటల యాజమాన్య పద్ధతులపై విస్తృతంగా వివరాలు అందించారు. అనంతరం, 35 వరి మినీ కిట్లను (రకం: %ఖచీవీ% 1638), 26 పాలెం పచ్చ జొన్న కిట్లను (రకం: %ల్ర్టూ%-2) అర్హులైన రైతులకు పంపిణీ చేశారు. ఈ విత్తనాల ద్వారా లభించే దిగుబడిని ఇతర రైతులకు పంపిణీ చేసి, గ్రామీణ వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని డాక్టర్ శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, ఏఈఓలు వాసవి, లక్ష్మీకాంత్, రమణ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ విత్తనాల పంపిణీని రైతులు హర్షంతో స్వీకరించగా, మరిన్ని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 04 జూన్ 2025

# తొర్రూర్ మున్సిపల్ నూతన వాహనాల ప్రారంభోత్సవం...

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి...





మన సాక్షి గొంతుక/ తోరూర్ జూన్ 3.తొర్రూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నూతన వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మామిడాల యశస్విని రెడ్డి నూతన వాహనాలను ప్రారంభించి మాట్లాడుతూ..తొర్రూర్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్రంలోనే తొర్రూరు మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానాన్ని, అన్నారు మున్సిపల్ వాహనాల కొనుగోలు ఎంతో అవసరం అని ప్రభుత్వ సహకారంతో మున్సిపల్ కార్యాలయానికి అందిన ఈ వాహనాలు, జెసిబి.వాటర్ ట్యాంకర్లు, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను అందించేందుకు తోడ్పడతాయని అన్నారు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూపాయలు 89 లక్షల వ్యయంతో కొనుగోలు చేయడం జరిగిందని మున్సిపల్ ప్రజలు తడి చెత్త పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ వందరోజుల కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు.మున్సిపల్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తే పట్టణ వాతావరణం శుభ్రంగా ఆరోగ్యంగా మారుతుంది. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, మున్సిపల్ ఏఈ రంజిత్, మేనేజర్ కట్ట స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ మాజీ ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ ల సమస్యలపై నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలి

**-అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి**

**-చిన్నా, పెద్ద తేడాలేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలి**

**టీడబ్ల్యుజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు**





మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:తెలంగాణ రాష్ట్రంలో గడిచిన ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు అనేకరకాల సమస్యలతో సతమతమవుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యుజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు వ్యక్తం చేశారు. జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలని అయన పిలుపునిచ్చారు. టిడబ్ల్యూజేఎఫ్ ఇబ్రహీంపట్నం డివిజన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య జిల్లాలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లోనే కొనసాగుతోందని, కొన్ని ప్రాంతాల్లో ఇండ్ల స్థలాలు ఇచ్చినా జిల్లా వ్యాప్తంగా ఇవ్వాల్సి ఉందన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇతర ప్రధాన సమస్యలన్నింటి పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎక్కడికక్కడ ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కాలపరిమితి విషయంతో పాటు విధివిధానాల రూపకల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న పెద్ద పత్రికలను తేడా లేకుండా జర్నలిస్టులందరికీ అక్రిడియేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే హెల్త్ కార్డులను అందజేయాలని తెలిపారు. జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీని వర్తింపజేయాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగిందని, పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి జర్నలిస్టులందరికీ పిల్లల ఫీజు రాయితీ లెటర్లు అందజేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి జిల్లా విద్యాధికారికి లేఖ రాశారని గుర్తు చేశారు. ప్రతి ఒక్క జర్నలిస్టు పాఠశాల ప్రారంభం కాగానే జిల్లా విద్యాధికారిని కలిసి లేటరు తీసుకునే ప్రయత్నం చేయాలని, ఒకవేళ్ళ జిల్లా విద్యాధికారి లేటర్ ఇవ్వకపోతే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. తామంతా జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు అందుబాటులో ఉంటామని ప్రతి జర్నలిస్టుకు తమ పిల్లల చదువుల ఫీజు రాయితీ లెటర్లు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్టు సంక్షేమమే కేంద్రంగా ప్రస్తుత అకాడమీ పెద్దలు పనిచేయాలని కోరారు. తదనంతరం ఏకగ్రీవంగాతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా సిలివేరు యాదగిరి, పాలాటి జగన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పంది శ్రీను, జబ్బూరి కుమార్, గుండెమోని శివకుమార్, సహాయ కార్యదర్శులుగా ఎర్ర లింగం, నలపరాజు సైదులు, కోశాధికారిగా ఆలంపల్లి రవీందర్, ప్రచార కమిటీ సభ్యులుగా కందుకూరి నగేష్ ఎన్నికయ్యారు. త్వరలో జరుగుతున్న జిల్లా కమిటీకి ఇబ్రహీంపట్నం ప్రాంతం నుంచి పంది వెంకటేష్ ,పంది క్రాంతి కుమార్, దుబ్బాక యాదగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా జోగు శ్రీనివాసులు ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ ప్రతిపాదించింది. ఈ సమావేశంలో ఫెడరేషన్ సీనియర్ నాయకులు చిలువేరు సురేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ

**గ్రామస్తుల కల నేరవేర్చిన ఎంపీ వద్దిరాజు**





మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 3 హైదరాబాద్ నాయకులు రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి,ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా అవిష్కరణ చేశారు ఈ అవిష్కరణ వేడుకలకు ఇనుగుర్తి,మండల పరిసర గ్రామాలకు చెందిన వేలాదిమంది హర్షధ్వానాల మధ్య,జైభీమ్ నినాదాలతో ఎంపీ తన పెద్దన్న వద్దిరాజు కిషన్,ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి,లోకసభ సభ్యులు బలరాం నాయక్,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,ఎమ్మెల్యేలు మురళీనాయక్,డాక్టర్ రాంచంద్రనాయక్, బీఆర్ఎస్ నాయకులు,ఐపీఎస్ మాజీ అధికారి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితర ప్రముఖులతో కలిసి అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం సభకు హాజరైన అతిథులపై గ్రామస్తులు, బాలబాలికలు పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు.అతిథులకు ఎంపీ తమ్ముడు వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ,ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలను పరిమితం చేసి,ఆ తర్వాత సమయానంతా గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి,అన్ని వర్గాల సంక్షేమానికి కేటాయిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఇంతటి చరిత్ర ఉన్న, ప్రాధాన్యత కలిగిన ఇనుగుర్తిని రాజకీయాలకు అతీతంగా మరింత అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుదామన్నారు.ఇందుకు సంపూర్ణ సహకారం అందించాలంటూ కలెక్టర్ కు తగు ఆదేశాలివ్వాల్సిందిగా నరేందర్ రెడ్డిని ఎంపీ రవిచంద్ర కోరారు,ఈ సందర్భంగా అతిథులను ఎంపీ రవిచంద్ర శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంటా సంజీవరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ మర్రి రంగారావు,మాల మహానాడు అధ్యక్షుడు లింగాల రవికుమార్, ఇనుగుర్తి మాజీ సర్పంచ్ రాంమూర్తి,పిల్లి సుధాకర్, సావిత్రమ్మ , సునీత,నాగరాజు,ఎల్లయ్య,వెంకన్న, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.ఇనుగుర్తిలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు ఎంపీ వద్దిరాజు తన సోదరులు కిషన్, దేవేందర్, వెంకటేశ్వర్లతో కలిసి చేయూతనందించారు.



# ప్రతి ఒక్కరు రెవిన్యూ సదస్సును వినియోగించుకోవాలి

**ఆర్డివో అనంతరెడ్డి, తహసీల్దార్ సునీత రెడ్డి**

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నంరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ సదస్సు ను మంగళవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ముకునూర్ గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా ఆర్డివో అనంతరెడ్డి, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ సునీత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈసి శేఖర్ గౌడ్ (మామ) హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు రెవిన్యూ సదస్సు లను వినియోగించుకోవాలని అన్నారు. భూభారతి చట్టం గురించి తెలియపరచడానికి, భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టం ద్వారా రెవిన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. లో ఎలాంటి భూ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో అనంతరెడ్డి, తహసీల్దార్ సునీత రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజ్ కుమార్, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**భూభారతి చట్టంతో రైతులకు మేలు : తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి**

కేశంపేట (జూన్ 3)(మన సాక్షి గొంతుకరైతుల భూమి సమస్యలకు పరిష్కారం చూపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ చట్టం 2025 అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి తెలిపారు. మంగళవారం బోదునంపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విరాసత్ ధ్రువీకరణ పత్రాన్ని లబ్ధిదారునికి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ… “పట్టాదారు పాస్‌పుస్తకాల్లో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణాలు తారుమారు కావడం, వారసత్వ హక్కుల రిజిస్ట్రేషన్ జరగకపోవడం వంటి సమస్యలు చాలాకాలంగా రైతులను వేధిస్తున్నాయి. వాటిని పరిష్కరించేందుకు భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది,” అని పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సుల ద్వారా భూమికి సంబంధించిన సమస్యలను అక్కడే స్వీకరించి, అధికారుల ద్వారా తక్షణమే పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు, భూస్వాములు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అజాం అలీ, ఆర్ఐ నివేదిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్, సురేష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింలు, సుందరయ్య, పర్వతాలు, పాండు, నగేష్, లింగారెడ్డి, అఖిల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

%–%భూ సమస్యల పరిష్కారించడానికే భూ భారతి చట్టం
%–%ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయలి
%–%కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్ నిరుపేదలకు వరం
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్ మెట్:రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో రైతు వేదిక అవరణంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. చట్టాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయాలని సూచించారు. ˇళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, నిరుపేదలకు వరమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.. అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ, అబ్దుల్లాపూర్మెట్ మండలానికి సంబంధించిన 236 మంది లబ్దిదారులకు. రూ.2. కోట్ల36 లక్షల37 వేల,376 రూపాయల కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడంలో నేను సైతం

## -ఇంటింటా బడిబాట ర్యాలీ నిర్వహించిన ఆశా వర్కర్లు

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:ఇంటింటా బడిబాట ర్యాలీ కార్యక్రమాని విద్యా కమిటీ సభ్యులు కంబాలపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామంలో నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం ఆరుట్ల గ్రామంలో మంగళవారం ఇంటింటా బడిబాట ర్యాలీ కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి ఆశా వర్కర్లు మేము సైతం అంటూ ప్రచారం చేస్తూ ర్యాలీని నిర్వహించారు. నర్సరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఆరుట్ల గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ అడ్మిషన్స్ ప్రారంభమైన సందర్భంగా గ్రామంలోని పిల్లలందరిని, చుట్టూ ప్రక్కల గ్రామాల పిల్లలను కూడా ఆరుట్ల ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యా కమిటీ సభ్యులు కంబాలపల్లి భాస్కర్ అన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల కోసం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ప్రత్యేక చొరవతో పది కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు సిసి రోడ్లు, కిచెన్ షెడ్, నర్సరీ పిల్లల కోసం ఆహ్లాదాకరరంగా పెద్ద పెద్ద గదులు, క్రికెట్ గ్రౌండ్, వాలీబాల్ కోర్టు, లైబ్రరీ, మొత్తం గ్రీనరీ, రెండు గేట్లు తో ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు చీమర్ల అమృత, సాతీరి జ్యోతి, రావుల అలివేలు, బోయపల్లి పుష్పలత, ఉదరి విజయలక్ష్మి, ఇంద్రోజు నాగలక్ష్మి, కె మణి, ఎస్ సంధ్య, ఎస్ సుజాత, ఎల్ పద్మ, కె సరిత, సునీత, ఏ సరిత, ఎస్ అలివేలు తదితరులు పాల్గొన్నారు.



# మంచాల మండలంలో రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఆర్డీవో అనంతరెడ్డి ఎమ్మార్వో ప్రసాద్ రావు

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల: రంగారెడ్డి జిల్లా మంచాల మండలం పరిధిలోని చీదేడు గ్రామంలో ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ అనంత రెడ్డి, మంచాల మండలం ఎమ్మార్వో ప్రసాద్ రావు, చీదేడు గ్రామ మాజీ సర్పంచ్ బైరిక రమాకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, గుడ్డిమల్ల చంద్రయ్య, చీదేడు గ్రామ కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు తిరుమల్, పాండాల శ్రీనివాస్, పల్లె పట్టాభి, గునుకుల రాజు, అనిల్, గ్రామస్థులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక జూన్ 3 హైదరాబాద్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఎంపీ రవిచంద్ర తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల స్మృతివనంలో మంగళవారం మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు "హ్యాపీ బర్త్ డే టీహెచ్ఆర్" కేక్ కట్ చేసి ఈ వేడుకలు జరిపారు.ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, బీఆర్ఎస్ నాయకులు, ఐపీఎస్ మాజీ అధికారి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితర ప్రముఖులతో కలిసి కేక్ కట్ చేసి "హ్యాపీ బర్త్ డే హ్యాపీ బర్త్ డే హరీషన్న హ్యాపీ బర్త్ డే","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"అంటూ నినాదాలు చేశారు.

# 14 ,15 తేదీలలో జరిగే సిపిఎం పార్టీ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల సిపిఎం పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణా తరగతులు తమ్మలోని గూడ గేట్ శ్రీ సత్యనారాయణ పంక్షన్ హాల్ లో జూన్ 14,15 తేదీ లలో జరిగే శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరైనారు.భూ భారతి రెవెన్యూ సదస్సుల లో పేద ప్రజల భూ సమస్యలు ప్రభుత్వం ,ఆధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన పార్టీ మండల కమిటీ , శాఖ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతూ జూన్ 14 15 వ తేదీలలో జరిగే యాచారం మండల సిపిఎం పార్టీ కార్యకర్తల రాజకీయ శిక్షణా తరగతుల సభ్యులందరూ పాల్గొనాలని రాజకీయ అసమానతల నుండి ప్రజలను రక్షించడానికి తయారు కావాలని, ప్రశ్నించడం నేర్చుకోవాలని, నేడు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ వైఫల్యాలపై ప్రజలను నిత్యం చైతన్య చేస్తూ కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని , శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. యాచారం మండలం లో భూ సమస్యలు చాలా రోజులు నుంచి పేరుకుపోయి వున్నాయని, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం, ఆధికారులు చోరవ చూపాలని, ఏళ్ళ తరబడిగా పేదప్రజలు సాగుచేసుకుంటున్న గైరాన్,పోరంబోకు, అసైన్మెంట్ భూముల హక్కులు కల్పించాలని, భూదాన్, సీలింగ్, సాధా బైనామా సమస్యలు పరిష్కరించాలని. అధికారులను కోరారు. దరణి ద్వారా తప్పులు దోరలి చాలా మంది తహాశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ వున్నారని, ఫార్మా నిషేధిత జాబితాలో వున్న భూములలో రైతుల పేర్లు ఆన్లైన్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల లో ప్రతి ఓక్కరి దరఖాస్తును పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని, లేదంటే తహాశీల్దార్ కార్యాలయం వద్ద అధికారులను నిలదీసి సమాధానం చెప్పేవరకు సిపిఎం పార్టీగా ఊరుకోమని, పేదలు సాగుచేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెంద్యాల బ్రహ్మయ్య, జంగయ్య, చందు నాయక్, మండల కమిటీ సభ్యులు ఫిరాటీ వెంకటయ్య, తావు నాయక్, జగన్, బాలరాజు, మౌనిక, కార్యదర్శులు భూషణ్, రమేష్, యాదగిరి, శ్రీరాములు, సత్యానారయణ, బంటి, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

భూ సమస్యల పరిష్కారించడానికే భూ భారతి చట్టం

ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయలి

కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్ నిరుపేదలకు వరం

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్ మెట్:రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో రైతు వేదిక అవరణంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. చట్టాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయాలని సూచించారు. భూ హక్కులు కలిగి ఉన్న వారికి ఈ చట్టం ద్వారా తగు న్యాయం జరుగుతుందన్నారు. గత పాలకులు అసైన్డ్, వక్ఫ్బోర్డు, సీలింగ్, భూదాన్, ఎండోమెంట్ భూములను కొల్లకొట్టారన్నారు. ఆ భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకొని పేదలకు పంచుతామని తెలిపారు. ఈ ప్రాంతంలో వందలకోట్ల విలువ చేసే, వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అక్రమార్కులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, నిరుపేదలకు వరమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.. అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ, అబ్దుల్లాపూర్మెట్ మండలానికి సంబంధించిన 236 మంది లబ్దిదారులకు. రూ.2. కోట్ల36 లక్షల37 వేల,376 రూపాయల కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.